
సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

## సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

- ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

కేతేపల్లి, అక్టోబర్ 18 : తొమ్మిదేండ్ల కాలంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన పార్టీ ముఖ్యకార్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు ప్రతి ఇంటికీ చేరాయన్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలన్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు మండలంలో అధిక మెజార్టీ వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ నెల 20న మండల కేంద్రంలో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎంపీపీ బడుగుల శ్రీనివాస్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి చిముట వెంకన్నయాదవ్, నాయకులు ప్రదీప్‌రెడ్డి, శ్రవణ్, యాదగిరిగౌడ్, నాయకులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

## ఎమ్మెల్యే చిరుమర్తిని అధిక మెజార్టీతో గెలిపించాలి

- జడ్పీటీసీ బలరాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏడుకొండలు

కట్టంగూర్, అక్టోబర్ 18 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని జడ్పీటీసీ తరాల బలరాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పిట్టంపల్లి, ఈదులూరు, పందనపల్లి గ్రామాల్లో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. అభివృద్ధిలో నియోజకవర్గాని అన్ని రంగాల్లో ముందుంచిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మరోసారి గెలిపించుకోవాలని కోరారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, సర్పంచ్ పసన సైదులు, ఎంపీటీసీ తవిడబోయిన భవాని, బీరెల్లి రాజ్యలక్ష్మిప్రసాద్, కో ఆప్షన్ సభ్యుడు జానిపాషా, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు గుండగోని రాములు, నాయకులు కట్ట జానకిరెడ్డి, గుండమల్ల పురుశోత్తం, చీర రవి, రామస్వామి, ముప్పిడి యాదయ్య, బుచ్చమ్మ, నకిరేకంటి నర్సింహ, గంట ప్రవీణ్, దేవరకొండ నరేశ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్

## ఎమ్మెల్యే కిశోర్ గెలుపుకోసం కృషి చేయాలి

శాలిగౌరారం, అక్టోబర్ 18 : తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను మరోసారి గెలిపించేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పల్లెబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని తిరుమలరాయినిగూడెం, రామగిరి, బండమీదిగూడెం, శాలిగౌరారం, అడ్లూర్, వల్లాల, ఆకారం గ్రామాల్లో మండల ముఖ్య నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, తాళ్లూరి మురళి, లోకసాని రంగారెడ్డి, కంబాలపల్లి కృష్ణ, గంట శంకర్, గుజిలాల్ శేఖర్‌బాబు, దుబ్బ వెంకన్న, గౌర వీరయ్య, బండారు శంకయ్యగౌడ్, మెట్టు నగేశ్, బోడ నర్సయ్య, కొన్‌రెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, వలిశెట్టి చంద్రకళ, చిరబోయిన శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

# కొట్లాటల కాంగ్రెస్‌తో ఒరిగేదేమీ లేదు

- మన పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ
- ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, అక్టోబర్ 18 : దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కొట్లాటలు, అశాంతి తప్ప ప్రజలకు పెద్దగా ఒరిగిందేమీ లేదని.. తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్నదని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ పట్టణంలోని కేవల్ఆర్ ఫంక్షన్ హాల్లో గురువారం జరిగిన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మన రాష్ట్రంలో అమలు చేసిన కంటివెలుగు పథకాన్ని ఢిల్లీలో అక్కడి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఐదేండ్లలో నకిరేకల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో ముందు ఆ పార్టీ నాయకులకే అర్థం కావట్లేదన్నారు. కర్ణాటకలో ఉన్నది రెండు పార్టీలేనని, అక్కడ బీజేపీకి ప్రత్యామ్నాయం లేకనే ప్రజలు దిక్కులేక కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. కర్ణాటకలో సీఎం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ కుర్చీలాట ఆడుతున్నారని ఎద్దేవ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కొట్లాటలు, పొట్లాటలు, కుర్చీలాటలు తప్ప ప్రజలకు ప్రయోజనం ఏమీ ఉండదన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ పింఛన్లు రూ.400, 500 మాత్రమే ఇస్తున్నారని, తెలంగాణలో మాత్రం ఆసరీ పింఛన్లు రూ.2,016, రూ.4,016 ఇస్తున్నారన్నారు. ఇది తెలుసుకున్న సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక ప్రజలు తమకూ బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా ఉందని, ఇందులోని అంశాలను కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. బీఆర్ఎస్‌కు ఓటేసి తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎన్నికల తర్వాత మిగిలి ఉన్న అభివృద్ధి పనులను సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో పూర్తి చేస్తానన్నారు. సమావేశంలో జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ గొర్ల సరితావీరయ్య, పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిల్వేరు ప్రభాకర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, నాయకులు తక్కెళ్లపల్లి ప్రభాకర్‌రావు, పెండెం సదానందం, సోమ యాదగిరి, దైద పరమేశ్, గుర్రం గణేశ్, మహమూద్ అలీ, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

### అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు

నకిరేకల్ : పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని దేవాలయ కమిటీని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఒకటో వార్డు, మండలంలోని కడపర్తి గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ గొర్ల సరితా వీరయ్య, నాయకులు మురారిశెట్టి కృష్ణమూర్తి, నడికుడి వెంకటేశ్వర్లు, కొండ జానయ్యగౌడ్, రాచకొండ వెంకన్న, పొడుగు లక్ష్మయ్య, సోమయ్య, కౌన్సిలర్లు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలి

డీఎస్ఓ వెంకటేశ్వర్లు

నకిరేకల్, అక్టోబర్ 18 : రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు సూచించారు. తాటికల్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని చీమలగడ్డ, గోరెంకలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో వానకాలంలో 6.75 లక్షల టన్నుల ధాన్యం వస్తుందని వ్యవసాయశాఖ అంచనా వేసిందని, ఈ నెల 20న కొనుగోలు ప్రారంభించాలని ముందుగా నిర్ణయించినప్పటికీ కలెక్టర్ ఆదేశాల మేరకు ముందుగానే కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రైతులు తీసుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి దగ్గరలోని రైస్ మిల్లులకు పంపించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన గన్నీ బ్యాగులు, రవాణా వాహనాలు వంటి వాటిని సమకూర్చినట్లు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులను ఎట్టిపరిస్థితుల్లోనూ మిల్లులకు పంపించవద్దన్నారు. ధాన్యం ఏ గ్రేడ్‌కు మద్దతు ధర క్వింటాకు రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183 చెల్లించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ డీఎం నాగేశ్వర్‌రావు, డీసీఓ కిరణ్‌కుమార్, డీటీసీఎస్ జ్యోతి, వ్యవసాయశాఖ అధికారి మల్లేశ్, ఏసీఓ నాగరాజు, కార్యదర్శి జగన్‌మోహన్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

కేతేపల్లి : మండలంలోని కొత్తపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం తాసీల్దార్ మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మారెడ్డి, ఏఓ బి.పురుశోత్తం, ఐకేపీ ఏపీఎం యాదమ్మ, సంఘ బంధం అధ్యక్షురాలు రాచకొండ నాగమణి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని జువ్విగూడెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి గిరిప్రసాద్, ఏపీయం మైసేశ్వర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘ బంధం అధ్యక్షురాలు అండాలు, సీసీలు జ్యోతి, మున్ని, రమాదేవి, ఏఈఓ విష్ణువర్ధన్ రెడ్డి, వీఏఓ పద్మ పాల్గొన్నారు.


నకిరేకల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎస్ఓ


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నరేందర్‌రెడ్డి

## ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ వివరించాలి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 : సీఎం కేసీఆర్ అన్ని వర్గాల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తలను కోరారు. బుధవారం మండలంలోని బాజకుంట గ్రామంలో నిర్వహించిన బూత్‌స్థాయి కమిటీల సమావేశంలో మాట్లాడారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాల ఫలాలు ప్రతి ఇంటికీ చేరాయని, వాటి లబ్ధిదారులందరూ తిరిగి బీఆర్ఎస్‌కే ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వేడుకల్లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థినులు

## జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుక

రామన్నపేట, అక్టోబర్18: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు బతుకమ్మలను పేర్చి, అనంతరం ఆటపాటలతో తెలంగాణ సంస్కృతిని చాటారు. కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ బుంగ సంజీవ, వైస్ ప్రిన్స్‌పాల్ శివకోటి, అధ్యాపకులు నిర్మల, కరుణ, రాజేశ్వరి, కవిత, నాగమణి, ఉమారాణి, సావిత్రి, వెంకట్‌రెడ్డి, నగేశ్, నర్సింహారావు, కిరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.